కుంగిన భానాజీపేట కాజ్‌వే

- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు
- కోతకు గురైన వైనం
- నిలిచిన రాకపోకలు


కుంగిన కాజ్‌వే


ప్రమాదకరంగా మారిన కాజ్‌వేపై ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న గ్రామస్తులు

రఘునాథపల్లి: మండలంలోని భానాజీపేట వాగు ఉధృతికి కాజ్‌వే కుంగి ప్రమాదకరంగా మారింది. కోతకు గురి కావడంతో రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలు రాకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వాగు వద్ద ఫ్లెక్సీ, కంప, రాళ్లు పెట్టారు. రెండేళ్ల క్రితం రూ. 30 లక్షలతో ఇక్కడ నిర్మించిన కాజ్‌వే గత యేడాది సగభాగం కొట్టుకుపోయింది. దీంతో మరో రూ.2 లక్షలు వెచ్చించి రివిట్‌మెంట్‌తో తాత్కాలిక మరమ్మతులు చేయగా మళ్లీ వాగు వరద ఉధృతికి కొట్టుకుపోయింది. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో లక్షలాది రూపాయలు వెచ్చించినా ఫలితం కనిపించని పరిస్థితి. ఎగువ ప్రాంతాల నుంచి ఎంత వరద వస్తుంది..? ఎంత సామర్థ్యంతో నిర్మించాలన్న కనీస విషయాలను సంబంధిత అధికారులు పరిగణలోకి తీసుకోకుండా వ్యవహరించిన తీరుతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. శాశ్వత పరిష్కారం కోసం హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలనే అయా గ్రామస్తుల ఆశలు అడియాశలవుతున్నాయి. భారీ వర్షాలకు వరద ప్రవాహం పైపుల గుండా వెళ్లే పరిస్థితి లేక కాజ్‌వే పై పొర్లుతోంది. బుధవారం ఇబ్రహీంపూర్, ఫతేషాపూర్ చెరువుల అలుగుల ఉధృతికి కాజ్‌వే కుంగడం, మరో వైపు లోతుగా కోతకు గురి కావడాన్ని గ్రామస్తులు గుర్తించారు. ప్రమాదకరంగా మారిన కాజ్‌వే నుంచి ప్రజలు వెళ్లకుండా గ్రామస్తులు హెచ్చరికంగా ఫెక్సీ, కంప, రాళ్లు ఏర్పాటు చేశారు. ఈ రహదారి గుండా భానాజీపేట, శ్రీమన్నారాయణపురం, కన్నాయపల్లి, గబ్బెట, కోడూర్, రామన్నగూడెం తదితర గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి వివిధ అవసరాల నిమిత్తం వెళ్తుంటారు. కాజ్‌వే దెబ్బతినడంతో అదనపు దూరంతో తిరిగి వెళ్లాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాజ్‌వే కుంగి పోవడంతో గ్రామ వాట్సాప్ గ్రూపులలో కాజ్‌వే దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని,, ఈ దారి గుండా ఎవరూ రావొద్దని, ఈ విషయాన్ని ఇతర గ్రామాల వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేయాలని పలువురు పోస్టు చేశారు. ఉన్నతాధికారులు స్పందించి కాజ్‌వేపై రాకపోకలు సాగేలా తగు చర్యలు తీసుకోవాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌ఎన్‌బీ డీఈ అశోక్‌ను వివరణ కోరగా స్పందించలేదు.

సాదాబైనామా ప్రక్రియ పరిశీలన


పాలకుర్తి: దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకన్న

పాలకుర్తి/కొడకండ్ల: సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం గురువారం పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని బమ్మెర, చెన్నూరు, అయ్యంగారిపల్లి, పాకాల, రేగుల గ్రామాల్లో నిర్వహించారు. రైతుల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ వెంకన్న పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు చంద్రమోహన్, నాగేశ్వరాచారి, డీటీ పద్మజ, ఆర్ఐలు నర్సింహ, రాకేశ్, జీపీ కార్యదర్శి యుగేందర్, రాము, రేణుక తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలతో పేదల జీవితాల్లో వెలుగులు

పాలకుర్తి టౌన్: ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న జీఎస్టీ సంస్కరణలు పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి దోహద పడుతాయని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగల నవీన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ అధ్యక్షతన జీఎస్టీపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పల్లె కుమార్, దుంపల సంపత్, వడ్లకొండ రవి, శ్రీనివాస్, ముంజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే మోదీ లక్ష్యం

జఫర్‌గఢ్: పేదల సంక్షేమమే ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యమని బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేశ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేదలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. నాయకులు గాదెపాక శ్రీను, శ్వేత, కోటి భాస్కర్, సందీప్‌గౌడ్, మూల మహేష్‌గౌడ్, బైరు పవన్, యాదనాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

సాక్షి నెట్‌వర్క్: దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. మండపాల వద్ద అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. నాల్గవ రోజు గురువారం అమ్మవారు కాత్యాయనీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.


కాత్యాయనీదేవిగా అమ్మవారు..


జనగామ: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో..


నర్మెట: వెల్దండలో పూజ చేస్తున్న భక్తులు


జనగామ: గుండ్లగడ్డలో..


చిల్పూరు: మల్కాపూర్‌లో..


స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..


దేవరుప్పుల వాసవీమాత ఆలయంలో..


రఘునాథపల్లి: కన్యకా పరమేశ్వరి ఆలయంలో..


పాలకుర్తి టౌన్: చండీహోంలో భక్తులు

బతుకమ్మ సంబురాలు


లింగాలఘణపురం: బతుకమ్మ సంబరాల్లో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, సిబ్బంది


రఘునాథపల్లి: పీహెచ్‌సీలో..


జనగామ: అంగన్‌వాడీ కేంద్రంలో..

లింగాలఘణపురం: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శ్రీదేవి హాజరయ్యారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది రంగురంగుల బతుకమ్మలను పేర్చి ఆసుపత్రి ఆవరణలో ఆటపాటలతో ఆనందించారు. డాక్టర్ స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో..

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వైద్య సిబ్బంది బతుకమ్మలతో ఆడిపాడారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కమలహాసన్, డాక్టర్ శ్రీతేజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో..

జనగామ: పట్టణంలోని మహంకాళీ స్ట్రీట్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసం అవగాహన కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ఓటీని ఏర్పాటు చేయాలి


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల/పాలకుర్తిటౌన్: రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మండలంలోని హక్యాతండా మీదుగా వెళ్తున్న ఎస్ఆర్ఎస్పీ కెనాల్ వద్ద స్లూయిస్ గేట్(ఓటీ)ని ఏర్పాటు చేసి నీటిని మళ్లించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో మంత్రి కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కలిసి కోరారు. నియోజకవర్గంలో వర్షపాతం నమోదైనప్పటికీ చెక్‌డ్యాంలు నిండకపోవడం వలన సాగు నీటి కొరతతో పంటలకు నీరందక ఎండిపోతున్నాయని, ఇందుకు శాశ్వత పరిష్కారంగా ఓటీని ఏర్పాటు చేయడం ద్వారా నియోజకవర్గంలోని పోచారం, బొమ్మకల్, కర్కాల, చీకటాయిపాలెం గ్రామాల్లోని చెక్‌డ్యాంలు నిండి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. చెక్‌డ్యాంలు నిండి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరి పంటలు పండి రైతులు ఆర్థికాభివృద్ధిని సాధిస్తారన్న ప్రతిపాదన పట్ల మంత్రి సానుకూలంగా స్పందించి సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం


రక్తదాన శిబిరంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు

బచ్చన్నపేట: రక్తదానం ప్రాణదానంతో సమానమని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు. శిబిరంలో 32 మంది నుంచి రక్తాన్ని బ్లడ్ బ్యాంక్ అధికారులు సేకరించారని తెలిపారు. అలాగే రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్‌రాజు, మండల వైద్యాధికారి సృజన, వైద్యులు క్రాంతిస్వరూప్, ప్రసన్నకృష్ణ, అరుణ, ఉమ, ఆదిలక్ష్మి, మానస, రాములు, సిద్దార్థరెడ్డి, దీప్తి, ఫార్మాసిస్టు బొడ్డు శ్రీనివాస్, నర్సింగ్ అధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశలు, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్


నినాదాలు చేస్తున్న నాయకులు

బచ్చన్నపేట: రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో సీనియర్ నాయకుడు ఎడబోయిన రవీందర్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు. అనంతరం బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో ఆయన మాట్లాడారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి సోమయ్య, భూక్య చందూనాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్ఎస్‌ను పూర్తి చేయాలి

- ఇంటర్ విద్య ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ వసుంధరాదేవి


మాట్లాడుతున్న వసుంధరాదేవి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎఫ్ఆర్ఎస్(ఫేస్ రికగ్నేషన్ సిస్టమ్)ను వందశాతం పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు అబ్జర్వర్, జాయింట్ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ కె.వసుంధరాదేవి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ విద్య ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల పరిసరాలను, సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ మారం రాజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా అధ్యాపకులు ప్రత్యేక చొరవతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కమలాకర్, నరేందర్ రావు, లావణ్య, కరుణాకర్, నవీన్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

చీటకోడూర్ బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడో?

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు


చీటకోడూర్ వాగు వద్ద దెబ్బతిన్న కల్వర్టు (ఫైల్)


యశ్వంతాపూర్ వాగు ఉధృతితో ఇబ్బంది పడుతున్న ప్రజలు

జనగామరూరల్: రెండేళ్ల క్రితం మండలంలోని చీటకోడూర్ గ్రామంలోని కల్వర్టు దెబ్బతింది. దీంతో పాఠశాలలు పోయే విద్యార్థులు, వివిధ గ్రామస్తులు నిత్యం అవస్థలు పడుతున్నారు. శిథిలవ్యస్థలో ఉన్న వంతెనతో రెండేళ్లుగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాగుపై తరచూ ప్రమాదాలు జరుగు తున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. అధికారులు బ్రిడ్జి నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి ప్రారంభించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. జనగామ–చీటకోడూరు మధ్యనున్న యశ్వంతాపూర్ వాగుపై ఉన్న కల్వర్టు రెండేళ్ల క్రితం భారీ వర్షాలు, చీటకోడూరు జలాశయం గేట్లను ఎత్తడంతో పూర్తిగా దెబ్బతింది. దీంతో లక్ష్మీతండా, దాసన్నగూడెం, నిడిగొండ తదితర గ్రామాల రాకపోకలకు ఆటంకమేర్పడింది. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వంతెన నిర్మాణానికి రూ.8 కోట్లు అవసరమవుతాయని పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. అంతలోనే ఎన్నికలు రావడం, కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో వంతెన నిర్మాణం అటకెక్కింది. కాగా, పంచాయతీరాజ్ శాఖ అధికారులు రూ.3 లక్షలతో తాత్కాలికంగా సీసీ రహదారి నిర్మించారు.

క్లుప్తంగా

ఉపాధి కూలీలు ఈకేవైసీ చేసుకోవాలి



కొడకండ్ల: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రతీ కూలీ ఈకేవైసీ చేయించుకోవాలని ఏపీఓ నరిగే కుమారస్వామి కోరారు. గురువారం కడగుట్టతండాలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ మండలంలో మొత్తం 9,764 మంది ఉపాధికూలీలుండగా 2,730 మందికి ఈకేవైసీ పూర్తయిందని, అన్ని గ్రామాల్లో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈకేవైసీ చేస్తున్నందున త్వరగా చేయించుకోవాలన్నారు. టీఏ భాస్కర్, కార్యదర్శి చెరిపల్లి జ్యోతి ఉన్నారు.

యూరియా కోసం ఆందోళన చెందొద్దు



చిల్పూరు: యూరియా దొరకదనే ఆందోళన చెందొద్దని, రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. పల్లగుట్ట గ్రామంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు ఆధ్వర్యంలో గురువారం రైతులకు యూరియా పంపిణీ చేశారు.

యూరియా నిల్వల తనిఖీ

మండలంలోని పలు షాపుల్లో యూరియా నిల్వలను మండల ఏఓ నజీర్‌రుద్దీన్‌తో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ ఏడీఏ వసంత సుగుణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియాను ఇతరుల పేరుతో పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. ఏఈఓలు నర్సింహులు, వినయ్‌కుమార్, యాకూబ్ తదితరులు ఉన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళి



నర్మెట: పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సేవనే జీవన కార్యంగా స్వీకరించి ఏకాత్మతా మానవతావాద సిద్ధాంతకర్త అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత అన్నారు. అనంతరం సేవా పక్షం సందర్భంగా మొక్కలు నాటారు. బైరగోని అంజయ్య, కొన్నె రాజు, రాజబోయిన జహంగీర్, జంగిటి నాగేశ్వర్, గోపాలాచారి, కల్యాణం రాజు, బొల్లం అవినాష్, గంగం గాల్ రెడ్డి, పాతూరి నారాయణ రెడ్డి, శంకరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బచ్చన్నపేట: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ మమతాబాయి సూచించారు. గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో శ్రమదానం నిర్వహించారు. అలాగే గ్రామాల్లో ర్యాలీలు చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. జీపీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయాలి



జనగామ రూరల్: సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా పట్టణంలో ప్రత్యేక విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు కోరారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక బతుకమ్మ కుంట, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదుట ఉన్న గ్రౌండ్‌లో, ఆర్టీసీ చౌరస్తా, అలాగే పట్టణంలోని పలుచోట్ల ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, మారబోయిన పాండు, జూకంటి శ్రీశైలం, నీల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సమసమాజ స్థాపనకు యువత పాటుపడాలి

జనగామ రూరల్: సమసమాజ నిర్మాణం కోసం యువత పాటుపడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. పట్టణ నాయకులు పంతం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం పట్టణానికి చెందిన చింతకింది అజయ్ కుమార్, కుర్రముల శ్రీకాంత్, తదితరులు సీపీఎం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కనకారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యుడు గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణకు జనగామ భక్తులు



జనగామ: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో స్వాతి నక్షత్రం పురస్కరించుకుని గురువారం జరిగిన గిరిప్రదక్షిణకు జిల్లా నుంచి వందలాది మంది భక్తులు తరలివెళ్లారు. గిరి ప్రదక్షిణ అనంతరం మెట్ల మార్గం గుండా కొండపైకి చేరుకుని ఉచిత బ్రేక్ దర్శనంలో లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. ధర్మపురి శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి, చింతకింత మల్లేశం, శంకర్, శివ, వెంకన్న, పర్శరాములు ఉన్నారు.

సేవా భావాన్ని అలవర్చుకోవాలి

బచ్చన్నపేట: విద్యార్థులు చదువుతోపాటు సేవా భావాన్ని అలవర్చుకోవాలని సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆనందాసు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడారు. గ్రామంలో వారం రోజులపాటు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ మధు, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కనుకయ్య, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో ఎల్‌ఈడీ స్ట్రీట్ లైట్లు



రఘునాథపల్లి: మండలంలోని ఐదు గ్రామాలకు ఎంపీ కడియం కావ్య రూ.10 లక్షల విలువైన ఎల్‌ఈడీ స్ట్రీట్ లైట్లు మంజూరి చేశారు. ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, మేకలగట్టు, అశ్వరావుపల్లి, వెల్ది గ్రామాలకు రూ.2 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. కాగా, గురువారం అయా గ్రామాలకు స్ట్రీట్ లైట్లు రాగా పంచాయతీ సిబ్బంది విద్యుత్ స్తంభాలకు బిగించారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఎంపీ కడియం కావ్య తన నిధులతో ఎల్‌ఈడీ బల్బులు పంపించడం పట్ల అయా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. జీపీ కార్యదర్శులు మహేశ్, నర్సింహ, కాంగ్రెస్ నాయకులు గొట్టం భాస్కర్‌రెడ్డి, గాజులపాటి మహేందర్, ఎండి హయతలి తదితరులు ఉన్నారు.

‘అంగన్‌వాడీల అక్రమ అరెస్టును ఖండించాలి’

చిల్పూరు: సమస్యలను పరిష్కరించాలంటూ సీఐటీయూ పిలుపు మేరకు చలో సెక్రటేరియేట్ ముట్టడికి వెళ్లిన అంగన్‌వాడీ టీచర్ల అక్రమ అరెస్టులను ప్రతీఒక్కరూ ఖండించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేశ్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు ఛలో హైదరాబాద్ వెళ్తే వారిని మహిళలని చూడకుండా పోలీసులు విచక్షణా రహితంగా ఈడ్చుకెళ్లి అరెస్టులు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించకుంటే మరోమారు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు.

కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలి

బచ్చన్నపేట: ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని టీపీసీసీ జాయింట్ కన్వీనర్ జంగిటి నరేశ్ కుమార్.. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగిరి ప్రీతమ్‌ను కోరారు. గురువారం హైదరాబాద్‌లో ఆయనను నరేశ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

పరామర్శ

దేవరుప్పుల: పెద్దమడూరు శివారు తండాకు చెందిన బానోత్ బాలునాయక్ మృతి చెందాడు. కాగా, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి గ్రామానికి చేరుకుని బాలునాయక్ మృతదేహానికి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు.గడ్డం రాజు, కూతాటి నర్సింహులు, పానుగంటి గిరిబాబు, మేకపోతుల నర్సింహులు, పానుగంటి కృష్ణ ఉన్నారు.

JANGAON COLLEGE OF EDUCATION
NIDIGONDA, 506244 - DIST JANGAON, TS.

Spot Admission for B.Ed - 2025-27

The following candidates allotted to this college have not reported the College. They are informed to report the college on or before **Dt: 30-09-2025** at **11-00 A.M.** otherwise their seats will be cancelled and allotted to the eligible candidates in Spot admission.

No. of Vacancies given to College : 05
Not Reported / Cancelled Candidates : 15

S.No	Rank	Hall Ticket No.	Name	Methodology	Details of Vacancy
1.	13991	2524402123	BOLLAM MADHURI	BIO-SCI	REG_BCB_UNR_FEMALE
2.	16994	2515601072	PALLAKONDA SAGARIKA	BIO-SCI	REG_ST_OU_GEN
3.	17095	2515508291	GADDAM RAJASRI	BIO-SCI	REG_BCB_OU_GEN
4.	2520	2525504243	KASANI RAJU	MATHS	REG_OPEN_UNR_GEN
5.	10380	2514403064	THAKUR PRIYANKA	MATHS	REG_BCB_OU_FEMALE
6.	10400	2515504257	YASAM SRAVANI	MATHS	REG_BCC_OU_GEN
7.	11828	2515505079	SAMUDRALA RAVALI	MATHS	REG_BCB_OU_FEMALE
8.	14218	2525505071	KASARLA VIJAYA LAXMI	MATHS	REG_BCA_OU_GEN
9.	16247	2515508515	JANNU SMITHA	PHY-SCI	REG_SC2_OU_GEN
10.	18929	2525601051	MOOD SREELATHA	PHY-SCI	REG_ST_OU_GEN
11.	18193	2524313036	RENUKA YATALA	SOCIAL	REG_SC2_OU_GEN
12.	18730	2515508264	CHINAGARI SUMALATHA	SOCIAL	REG_SC1_OU_GEN
13.	20061	2525503020	CHOUDHARI PRANALI	SOCIAL	REG_BCB_OU_GEN
14.	20536	2525503120	ARUNA SINGAPURAM	SOCIAL	REG_BCE_UNR_GEN
15.	21567	2525601090	AJMEERA SATHWIKA	SOCIAL	REG_ST_OU_GEN

The candidates who have qualified in **Ed.CET - 2025** and have not taken admission anywhere so far are informed to attend **SPOT ADMISSION** in our College on Dt: 30-09-2025 at **11:00 A.M** along with all the original Certificates. No application will be considered after **12.00 P.M.**

Cont: 9492574010, 7032695092 - Principal & Secretary

NOTIFICATION FOR ADMISSION INTO B.Ed COURSE UNDER 'B' CATEGORY MANAGEMENT SEATS FOR THE ACADEMIC YEAR 2025-27

NAME	CODE	COURSE	B-CATEGORY
Jangaon College of Education	JANG	B.Ed	12 Seats

Applications can be had from the college office on all working days from 9-30am to 4-30pm.

Secretary & Correspondent

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేశ్ (S.R) : 9849921793 (జనగామ)
ఎన్. అనిల్ (S.R) : 9949363827 (పాలకుర్తి)
ఎల్. అనిల్ (S.R) : 8074977328 (స్టే॥ ఘన్‌పూర్)